చేతిలో వున్న
అధికారాన్ని
దుర్వినియోగం చేసిన
ఫలితంగా అతనికి
మిగిలింది?

# పదవీచ్యుతులు

ఎస్.రాజేశ్వరి
కథ

"ఇదిగో... సాయంత్రం ఐదున్నర అయినా సరే... నాతో చెప్పకుండా ఎవ్వరూ వెళ్ళడానికి వీల్లేదు. మీకే... చెప్తున్నాను. సురేష్ (ప్యూన్) దగ్గర్నుంచీ... మేనేజర్ గారివరకు... అందరికీ వినపడిందా?ఫఫఫ చూపుడు వేలుతో... అందర్నీ శాసించినట్లు... కలియచూసి, వచ్చినంతవేగంగానూ... స్ప్రింగ్ డోర్ తెరుచుకుని, తన కాబిన్‌లోకి వెళ్లిపోయింది. మెజరర్... రమాదేవి.

ఓ మెట్టు ఎక్కువే అయినా, సెక్రటరీ పదవిలో వున్న రాజేంద్ర వింతగా చూస్తూ..

మౌనంగా వుండిపోయాడు. పాపం! మగవాడుకదా!

అర్థం అయి అవనట్లు సెక్షన్‌లో అందరూ... "అసలేం జరిగిందో?" ప్రశ్నార్థకంగా...ఒకరి మొహాలొకరు చూసుకుంటూ..

వెర్రిమొహాలేశారు అయోమయంగా...

రమాదేవి... అందగత్తేంకాదు. ఇంత లావు అంతెత్తు భారీ విగ్రహమూ... అజంతా సుందరి అంతకంటె కాదు. ఆఫీసరు హోదాలు... అటువంటి జీతాలు అసలే లేవు. కోరుకున్న మొగుడు కట్టిన మంగళసూత్రాలు... కష్టపడి సంపాదించుకున్న డిగ్రీలు తప్ప... చెప్పుకోతగ్గ క్వాలిఫికేషన్లు ఏమీ లేవు. అందుకే సర్వీసుతోపాటు పెరిగిన జీతం తప్ప... ప్రమోషన్లేమీ లేక క్లర్కుగానే మిగిలిపోయింది. ఈ మధ్యకాలం కలిసొచ్చింది. అదృష్టం అందలం ఎక్కించింది. సొసైటీ మెజరరుగా... గద్దెనెక్కింది. అది ఆమెకి ఇంద్రపదవిలానో... చంద్రమండలంలోనో వున్నంత అనుభూతి. అందుకే వంటినిండా అహం... నోటినిండా దురుసు



మరింత ఎక్కువయ్యాయి. సొసైటీ ప్రజలని శాసించడం అంటే మాటలా మరి? పాతిక ముప్ఫై మందున్న... ఒక సెక్షన్ మొత్తం... తన అథారిటీ కింద... తను సంతకం పెడితేగాని... మారని చెక్కులు... తన పర్మిషన్ లేందే కాలు కదపడానికి వీల్లేని... ముఖ్యంగా మగవాళ్లు (ఇంట్లో మొగుడి సంగతేమోగానీ) ... ఇక్కడ ఇంత

మంది... తన చెప్పుచేతల్లో వున్నారంటే... ఎంత గర్వం? తన సాటి కొలీగ్స్ అందరిలో కీ... తనకే ఈ పదవి లభించడం... జన్మ సుకృతం. అందుకే సాటి వాళ్లందరికీ కుళ్లు. తనంటే ఏడుపు. పైగా ఈ మధ్య తమ కాస్త శ్రద్ధ చూపిస్తోంది. అదే... వెనకటిలా వెలిసిపోయిన చీరలు, పాత పాత జాకెట్లు కాకుండా... అప్పుచేసినా సరే... కొత్త కొత్తవే వేసుకుంటోంది. మొన్నటిదాకాఎంత పెద్ద జడ వుండేదని? ఆవు తోకలా దానికో పెద్ద రిబ్బను పెట్టేది. ఒకోసారి జడగంటలు పెట్టే... ఇంకా పెద్దగా అల్లేది. ఇంకా మనసువిప్పితే రెండు జడలు చక్కగా వేసుకు(న్నాననుకుని)నేది. ఒకోసారి మరీ అందంగా కనబడాలని... (అనుకుని) తట్ట బోర్లించినట్లు పెద్ద ముడి చుట్టుకునేది... పొట్టి మనిషేమో... బుట్ట మేడమీద పెట్టుకున్నట్లు వింతగా వికారంగా వుండేది. చామనఛాయ ముఖానికి ఎర్రటి పెద్ద బొట్టు... పెద్ద కళ్లద్దాలు... ప్చ్ ఏమిటో... కొందరు వర్ణించడానికందరు. ప్రమోషనొచ్చిందిగా... అందుకే వెంకన్నబాబు... వీలా ల అందాలు చూడలేకన్నట్లు. ముక్కుబడికి ఒద... అంత పెద్ద జడనీ... నిర్దాక్షిణ్యంగా పుచ్చేసుకున్నాడు. పాపం! ఇప్పుడు — ఏ రకంగా అలంకరించుకోవాలన్నా... అప్పుడప్పుడే వస్తున్న కనీ కనబడని జుట్టు... కటింగ్ చేయించని మగవాడి క్రాపులా... ఎగుడుదిగుడుగా వుంటుంది — నలుపూ తెలుపూ కాకుండా ... లావూ పన్నమూ లేకుండా ... పొట్టీ పూర్తిగా పొడుగూ కానీ — మధ్య విగ్రహం. చూడగానే మరోసారి చూడాలనిపించే ఆకర్షణ మాత్రం లేదు. అయినా ఆకర్షణా వికర్షణలనేవి — అవతలి వారి దృష్టిని బట్టి వుంటాయ్. అందుకే... పైవాణ్ణి ఆడించగల గడుసుతనం... తన చెప్పుచేతల్లో వుంచుకోగల తెలివీ సంపాదించుకుంది. "ఆ" ఇంతకూ చూశారా?... ఆడగోలలో పడి... ఏడకో పోతున్నాం.

అసలు సంగతి... ఆరోజు పొద్దున్నే పదిన్నరకి... సెక్షన్‌లో అడుగుపెట్టానే... విసవిసా క్లర్కు దగ్గరకెళ్లి... "ఇదిగో... ఈ చెక్కులు... నాకు చాలా అర్జంటు... అవతలి వాళ్లు నాకు చాలా ముఖ్యమైనవాళ్లు.. . నేనీ రోజు వాళ్లకివి... సంతకాలు పెట్టించి ఇచ్చెయ్యాలి. మీరు తొందరగా తయారుచేసి వుంచండి" అంటూ... అప్లికేషన్లు ఆవిడ టేబుల్‌మీద...విస్సురుగా పడేసింది. "అవన్నీ లోన్లు చెక్కులు ఫైవ్‌ పదుతుంది... అంత తొందరగా తయారుచేయడానికి... లెడ్జర్లు తేవడానికింకా ప్యూన్‌కూడా రాలేదు' ' మనసులోనే అనుకుని... తనేం తక్కువా? అల్లాంటి పదవి తనకే వుంటే... అంతకు వెయ్యిరెట్లు వెలగబెట్టేది" (మనసులోనే) అనుకుంటూ... ఆవిడ మొహంలోకి ఓసారి నిర్లక్ష్యంగా చూసి..."

"రాద్ధాంతలే... మెల్లగా... చెప్పగానే చెయ్యడానికి నేనేమన్నా ... నీ మొగుణ్ణా"... అన్నట్లు ఆ కాగితాలన్నీ పక్కన పెట్టేంది...' దొంతరగా పర్చిన బాల...

చాలా రోషం వచ్చినా... నిగ్రహించుకున్న రమాదేవి... "అలా పక్కన పెట్టటంకాదు. చాలా అర్జంటు. మళ్లీ ఓ గంటలో వస్తాను... త్వరగా తయారు చేసుంచండి." కోపంగా హెచ్చరించి... విసవిసా వెళ్లిపోయింది.

"పొద్దున్నే ఏమైందిరా దీనికి?... మొగని తోగాని కొట్లాడొచ్చిందా ఏంది?" అంటూ వాళ్ల వాళ్లభాషలో... పక్క సీట్ల క్లర్కులు... వాళ్లల్లో వాళ్లు గొణుక్కున్నారు.

"దీని గొప్పంతా... మన దగ్గరే... ఈ విసుర్లు... కసుర్లు... నా దగ్గర కాదు..." అంటూ... అదే కాలనీలో పక్క వీధిలోనే వుండే బాల... మెల్లగా ఓచర్లు చేతిలోకి తీసుకుని... లెడ్జర్లు తెమ్మని... ప్యూనుకి పురమాయించింది. బాలంటే... అదే బాలా త్రిపురసుందరి. నిజంగా మనిషికూడా అలాగే అమ్మవారిలానే వుంటుంది. చెయ్యెత్తు భారీ విగ్రహం. పెద్ద కళ్లు... కళ్లనిండా కాటుక... ఎర్రటి పెద్ద బొట్టు... మెడనిండా నగలు, పొట్టి జడ... వయసు వేడికి వన్నెతగ్గినా... తగిన అలంకరణతో... చక్కనిదే అనిపించేలా... నిండుగా మెండుగా వుంటుంది ఒక్క పదవిలో తప్ప... మిగిలిన అన్నిలక్షణాలు ఆవిడకన్నా ఎక్కువే. ఒకే కాలనీలో సంవత్సరాల తరబడి వుండడంతో... పాత కక్షలేమున్నాయో తెలియదుగానీ... ఇద్దరికీ మధ్య పచ్చగడ్డి వెయ్యకుండానే భగ్గుమంటుంది. ఇద్దరు క్లర్కులే అయినా, ఆవిడ బాంకిలో అనే గర్వంతో... సొసైటీ బాలని కాస్త చిన్న చూపు చూస్తుంది. సొసైటీ అయితే మాత్రం నీకంటె పెద్ద ఇల్లు నాకుంది... నీ మొగుడిలా మా ఆయన నిరుద్యోగి కాదన్నగర్వం ఆమెకుంది. ఇలా ప్రతీ దాంట్లోనూ... అడుగడుక్కీ ఇద్దరికీ ఏనాడూ పడదు.... ఇప్పుడసలే...

అందుకే... బాల మెల్లగా టీ తాగి... లెడ్జర్లు తెప్పించుకుని, కాగితాలు సవరించుకుంటూ... రాయటానికుపక్రమించేసరికి... గంట దాటింది. రమాదేవి రానే వచ్చింది. వస్తూనే 'హీల్లు' చెప్పులు టకటకలాడించుకుంటూ నేరుగా బాల దగ్గరకే వెళ్లింది. ఏముంది? ఎక్కడివక్కడే వున్నాయ్. తోక తొక్కిన త్రాచులా బుసకొట్టింది.

సెక్షనులో సంచలనం. అందరిలో పెద్ద అలజడి... కలాలు ఆగిపోయాయ్... కాగితా

## స్వేచ్ఛాజీవి



క్రికెట్ సన్యాసం స్వీకరించిన తర్వాత తనకెంతో హాయిగా వుందంటున్నాడు కపిల్‌దేవ్. రెండు దశాబ్దాల తర్వాత ఇంకొకరి క్రమశిక్షణలో వుండనవసరంలేకుండా తన ఇష్టం వచ్చినట్లు తిరగడం తనకెంతో థ్రిల్‌ను కూడా ఇస్తోందట — ఈ క్రికెట్ హీరోకి! "ఇప్పుడు నేను స్వేచ్ఛాజీవిని! నా ఇష్టం వచ్చినట్లు పార్టీలకు వెళ్లవచ్చు — అర్ధరాత్రి దాకా రోడ్లమీద తిరగవచ్చు" అని కూడా అంటున్నాడు. మన దేశానికి ఎంతో పేరు తెచ్చిన కపిల్! అంటే క్రికెట్ ఆడేవారు ఎలాంటి స్వేచ్ఛాలేకుండా — ఇంకొకరికి బానిసలాగా వుండాలంటారా... నిజమేనేమో — కపిల్‌లాంటి సీనియర్ క్రికెటర్ అన్నతర్వాత — అబద్దమెలా అవుతుంది సార్! — జూపిటర్

లు కదలట్లేదు. ఎవరి సీట్లలో వాళ్ళు కదలకుండా చెవులురిక్కించి కుతూహలంగా కళ్ళతోనే ఒకర్నొకరు పలకరించుకుంటూ... కూర్చుండిపోయారు...

"నేను... చెప్పే వెళ్ళానుకదా. చాలా అర్జంటని? ఎందుకంత నిర్లక్ష్యం?" కంచుగంట ఖంగుమంది. నిశ్శబ్దం తాండవిస్తోంది. రాసిన ఓచర్లకి పిన్నులు గుచ్చుతూ... రమాదేవి మొహంలోకి... ఓసారి సాలోచనగా చూసి... మళ్ళీ కాగితాలు సర్దటంలో మునిగిపోయింది.

అగ్నికి ఆజ్యం పోసినట్లు రమాదేవి మరింత రెచ్చిపోయింది. అరికాలిమంట నెత్తికెక్కింది... "మీరేం రాయక్కర్లేదు. ఇలా ఇవ్వండి. ఇష్టంలేకపోతే చెయ్యనని చెప్పచ్చుగా" అవే చేతిలోంచి కాగితాలు లాక్కుని... పక్కనే వున్న మరో క్లర్కుకిచ్చి..." ఇవి తొందరగా తీసుకురండి"... అంటూ వెనుదిరిగింది.

"అంటే... అక్కడికి నేను పనిచెయ్యని దాన్ని... అతనే పన్జేసేవాడూనా? ఆ పనేదో ముందే చెయ్యకపోయారా? అతనికి పొద్దున్నే ఇవ్వాల్సింది రాయమనిచ్చి ఇలా ఇన్సల్ట్ చేయడం... మంచిదికాదు. మర్యాద అంతకటే కాదు" ఎదురుతిరిగింది బాల.

"ఇదీ... నా స్వంతపని. నా ఇష్టం వచ్చినవాళ్ళతో చెప్పి చేయించుకునే హక్కు నాకుంది. చెప్పింది చెయ్యకపోగా ఇంకా ఎదురు మాట్లాడ్డం ఒకటి... నోరు మూసుకుని నీ పని నువ్వు చేసుకో... పాత పరిచయంతో చటుక్కున అనేసింది రమాదేవి.

"నువ్వు గివ్వు అంటే మర్యాద దక్కదు. అవన్నీ మన ఇంటిదగ్గర. ఇది ఆఫీసు...

"అబ్బో... ఇప్పుడు గుర్తొచ్చిందా ఆఫీసని? చెప్పిన పని చెయ్యడానికీ... ఆఫీసనిపించలేదా?"

"నీకసలు గుర్తుంటేగా? అక్కడ సెక్షన్లో నీ బాసు దగ్గర పనెగ్గొట్టి... ఇక్కడ మా దగ్గర అథారిటీ చలాయించడానికొస్తావ్. నీ సెక్షన్లో కథల్జెప్పి... ఇక్కడ మా దగ్గర కదం తొక్కుతావ్. అబ్బ ఎవరిగొప్పలెవరికి తెలియవ్? అందర్నీ కాకాపట్టి... అందలం ఎక్కితే సరిపోదు. ఆ గౌరవాన్ని నిలబెట్టుకోటం చేతనవ్వాలి. స్వచ్ఛమైన ఆడవాళ్ళలా... (జుట్లు పట్టుకోటం తప్పితే! పోట్లాడుకుంటున్నారు. సెక్షన్లో గాలి స్తంభించింది. పనాగిపోయింది. ఎక్కడివాళ్ళక్కడ ప్రతిమల్లా వుండిపోయి వింత చూస్తున్నారు.

"ఇది నీ ఇల్లుకాదు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడడానికి ఇంటికెళ్ళిపోవచ్చు. మీరీరోజసలు పన్జెయ్యడానికి వీల్లేదు. మేనేజర్ గారూ... ఈవిడకేం పని ఇవ్వకండి. ఈ రోజీవిడ ఆబ్సెంట్. నా ఇష్టం వచ్చినవాళ్ళతో పని చేయించే అధికారం నాకుంది. నాకే ఎదురుతిరుగుతావా? ఆఫీసంటే ఎలా బిహేవ్ చెయ్యాలో నేర్చుకోండి. మీరింటికెళ్ళచ్చు" అధికార మదంతో గట్టిగా అరిచి... సుడిగాలిలా రివ్వున తనకాబిన్లోకెళ్ళిపోయింది.

"తయారైతే... 'ఇలా తీసుకురండి... సాయినాథ్" పిల్చింది క్లర్కుని... "ప్రెసిడెంట్ గారు వెళ్ళిపోకుండా సిగ్నేచర్స్ పెట్టించాలి. పక్క సీట్లో...రాజేంద్రతో చెప్తూ..."


"రెడీ... మేడమ్" అతి వినయంగా రాసిన చెక్కులు... లెడ్జర్లు... కాగితాలు...

అన్నీ తనే మోసుకుని పరుగులాంటి నడకతో లోపలికెళ్లాడు... క్లర్కు సాయినాథ్... అతను ఆవిడకి... హితుడు... సన్నిహితుడు. ... అప్పుడప్పుడు అవసరానికి అప్పులిచ్చే ఆపద్బాంధవుడు... ఇంకా కావలసిస్తే అంట్లుకూడా తోమి అమ్మగార్నిమెప్పించగల సమర్థుడు. పైవాళ్లదగ్గర ఎంతో సామర్థ్యం లేకపోతే... ప్యూనుగా వచ్చినవాడు క్లర్కు కాలేడుకదా... అందుకే అన్ని విధాలా నాథుడు.

వచ్చిన పని అయిపోగానే... కావలినవి చేతిలోకి తీసుకుని... కేబిన్‌లోంచి బయటకొచ్చి.... "మీరీరోజు పనిచెయ్యడానికి వీల్లేదు. ఇంటికెళ్లిపోవచ్చు..." మరోసారి బాలనుద్దేశించి వార్నింగ్ ఇచ్చింది. "నేను మళ్లీ ఆఫ్టర్ లంచ్ వచ్చినప్పుడు మీరు సెక్షన్‌లో కనిపిస్తే బాగుండదు. తర్వాత మీ ఇష్టం" గట్టిగా హెచ్చరించి... లిఫ్ట్‌వైపు దారితీసింది. .. మూడంతస్తులు అస్తమానం మెట్లమీంచి అంటే కష్టంకదా..

"ఏమైందిర దీనికీరోజు... ఇది పదవిలోకొచ్చినసంది ఒకటే కిరికిరీ. మగణ్ణి తిట్టినట్టు ఒకటే ఒర్లుడు అసలీ ఆడోల్లకీ... ఎక్కువ అధికారమీయద్దు బాస్... వీల్లతోని పెద్ద నెత్తినొప్పి... కొత్త కొత్తగా అడుగుపెట్టిన కొందరు కుర్రాళ్లు... అచ్చమైన వాళ్ల భాషలో రకరకాలుగా కామెంట్ చేసుకుంటున్నారు.

తాను సెక్రటరీ అయివుండికూడా ఏమీ చెయ్యలేక తటస్థంగా వుండిపోయాడురాజేంద్ర. రాజేంద్రదంటే నిజంగా రాజేంద్రుడిలానే వుంటాడు. రాజులలోరాజు, నరులలో ఇంద్రుడు.. అన్నట్లు... రాజసం ఉట్టిపడే రసరాజులా... రమణీమనుల ఎడదను దోచే రాజేంద్రుడిలా... పదవికి తగ్గ ఠీవి, దర్పం ఉట్టిపడుతూ... చూడగానే మంచి అభిప్రాయం కలిగేలా హుందాగా... అందంగా వుంటాడు. అందుకే ఆయనంటే అందరికీ అభిమానం... గౌరవం... భక్తి.. వినయం...



వళ్లుమండిన బాల ఎక్కడి కాగితాలక్కడే పడేసి... "నాకేం పన్లేదా? వెళ్లు వెళ్లు అని వందసార్లు చెప్పించుకోడానికి... ఏం జరుగుతుందో చూద్దాం..." అనుకుని అంతకి నాలుగురెట్లు తిడుతూ... అన్ని అంతస్థులు దిగి కిందకెళ్లిపోయింది. ఆవిడకేం తక్కువ? ఇరవై ఏళ్ల సర్వీసులో... అందరూ ఫ్రండ్సే. మిగతా అన్ని సెక్షన్లకీ వెళ్లి... అందరితోటీ తలా గంటా గడిపి... (వాళ్ల పనికూడా తగలేసి...) సాయంత్రం ఐదింటికి సెక్షనుకొచ్చింది. ఇదంతా ముందే గమనించడంతో అంతకుముందే ఐదున్నరయినా ఎవరినీ వెళ్లద్దన్న రమాదేవి హెచ్చరిక... గుర్తొచ్చి... ఏం జరుగుతుందో అన్నట్లు భయంభయంగా... ఆమె రాకని సెక్షనంతా వింతగా చూస్తున్నారు. కేబిన్‌లోంచి రాజేంద్ర సెక్షన్‌లో మిగిలిన అందరిలోనూ... కలవరం మొదలైంది. ఇప్పుడు ఏం జరుగబోతోందో? మేడమ్ ఎవరినీ వెళ్లద్దంది. మరోసారి బాలని తిడుతుందా? ఆడాళ్లు కదా జుట్లు పట్టుకుంటారా?" రకరకాల ఆలోచన్లు... అందరి బుర్రల్లోనూ... గిరగిర్లాడుతున్నాయ్.

అంతా గమనిస్తున్న రమాదేవి... ఒక నిర్ణయానికి వచ్చి, కుర్చీ వెనక్కి జరుపుకుని ... చివాల్న లేచి... కేబిన్‌లోంచి చకచకా వచ్చి... సెక్షన్ మధ్యలో నిలబడింది.

అందరిలోనూ సంచలనం. క్షణమొక యుగంలా గడుస్తోంది. పిన్‌డ్రాప్ సైలెన్స్...

ఐదు... పదీ... ఇరవై... ముప్పై... ఐదున్నర అయింది.

ఓసారి... ఠీవిగా వాచీ చూసుకుంది. అందరూ ఉన్నట్లేనా? ఎవ్వరూ వెళ్లలేదుకదా? చుట్టూ కలియజూసింది. అందరూ జాగ్రత్తగా వినండి "ప్రొద్దున్న... బాలా త్రిపుర సుందరిగారు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించినందుకు, ఆఫీసన్న ఇంగితంకూడా లేకుండా, నోటికొచ్చినట్టు మాట్లాడినందుకు, చెప్పిన పని చెయ్యకుండా ఎదురుతిరిగినందుకు క్షమాపణాపత్రం లిఖితపూర్వకంగా రాసిచ్చినాసరే... లేదా నా కాళ్లమీద పడి చెప్పినా సరే... ఏం బాలమ్మగారూ? మీ తప్పుని ఏ రూపంలో ఒప్పుకుంటారో ఆలోచించుకోండి!" అధికారమదంతో గర్వంగా నిలబడింది.

నిజానికి ఆవిడకన్నా పెద్దదే బాల. నలభైలోపున్నరమాదేవి నలభై దాటిన బాలని అలా అడగడం ఎవ్వరికీ నచ్చలేదు. ఆవిడేకాదు, ఆవిడకన్నా ఇంకా కొందరు క్లర్కులు, హెడ్‌క్లర్కులు... సమవయస్కులు వుండి కూడా సాటిమనిషికి ఇంత అవమానం జరుగుతుంటే, ప్రతిఘటించలేక తెల్లమొహం వేశారు. మనసులో బాధగా వున్నా... బరువు బాధ్యతలు మోస్తున్న వాళ్లు... ఎవరి ఉద్యోగాలు వాళ్లవి. అందుకే ధైర్యం చాలడం లేదు. అందుకే రాజేంద్రకూడా ఈ ఆడవాళ్లగోల... అంత చిన్న విషయానికి... ఇంత రభస? ఆడదానికాడదే ఎంత బద్ధ శత్రువు? ఈ గోల ఎట్నుంచి ఎటు తిరుగుతుందో? కల్పించుకోకుండా మిన్నకుండిపోయాడు. గోడనున్న గడియారం చప్పుడు తప్ప... అంతా నిశ్శబ్దం.

"నేను... రెండూ చెయ్యను..." తల విస్సురుగా అంది బాలమ్మగారు.

"అయితే నిన్ను సస్పెండ్ చేస్తాను. ఇంకా తల్చుకుంటే డిస్మిస్‌కూడా చేయిం

చగలను'' అంతకు రెట్టింపు పొగరుతో అంది రమాదేవి.

''అవును... మహాతల్లివి... అడుగుపెట్టాక నీ లీలలు ఘనకార్యాలు... తెలియందెవరికి?... కేవలం నీకు వచ్చునంతమాత్రాన... ఏదో నెపంతో... నీకు... బలైన వీణ, రేణుక, రమణి... డిస్‌మిస్ అయినా ప్రాణానికి ఉషారుమని ఇంట్లో వున్నారు. తల్లీ... నువ్వెంతకైనా తగినదానివే... అందరి కళ్లముందు... వాళ్ల ముగ్గురు మెదిలారు... ఓ రకమైన సన్నని భయం... కాస్త వణుకు... అందరూ ఒక్కసారి... జాలిగా బాలవైపు చూశారు.

ఉలిక్కిపడింది బాల. పెళ్లికావలసిన అమ్మాయిలు చదువు పూర్తికాని కొడుకు... అప్పుచేసి కట్టిన ఇల్లు అన్నీ మస్తిష్కంలో మెదిలాయ్... డిస్‌మిస్ అయిన ముగ్గురు... దీనంగా కనిపించారు... ఏ కారణం లేకుండా వాళ్లనే ఇంటికి పంపిందంటే... తనొక లెక్కా? వెనకాల అండదండలులేక, కోర్టుకెక్కలేక... పాపం! దీనికి బలైపోయారు? అయినా తను మాత్రం? ఉన్న పదేళ్ల సర్వీసుకి కోర్టులచుట్టూ తిరగ్గలదా? అందుకే... అందుకే... భయంతో ఒక్క ఉదుటున కుర్చీలోంచి లేచింది. అందరిముందు వంగి, ఆమె కాళ్లకి దణ్ణం పెట్టి... అమ్మా! రమాదేవిగారూ! నాదే తప్పయింది. మీకు ఎదురుతిరిగాను. మీరు చెప్పినపని చెయ్యకుండా ఎదిరించి మాట్లాడాను. నన్ను క్షమించండి. ఇంకెప్పుడూ ఇలాంటి పొరపాటు జరగనివ్వను. నన్ను పదేపదే క్షమించమని ... వేడుకుంటున్నాను'' అని గట్టిగా అందరికీ వినపడేలా చెప్పి... కుర్చీలో కూలబడి కొంగడ్డం పెట్టుకుని వలవలా ఏడ్చింది. ఆ అవమానం అందరికీ జరిగినట్లు బాధతో... అసహ్యంతో... అవమానంతో అందరి గుండెలు ఒక్కసారి బరువెక్కాయ్. ఎవ్వరికీ నోటమాటరాలేదు. లిప్తపాటులో జరిగిన సంఘటనకి... ఇంకా తేరుకోలేదు. ఇంత లావు అంతెత్తు మనిషి... అలా వంగి

## పాత్ర!

''మీరు ఇప్పటివరకు ఎన్నో వైవిధ్యంగల పాత్రలు పోషించారుగదా! ఇంకా మీరు పోషించాల్సిన పాత్ర ఏమైనా వుందా'' అడిగాడు ఓ విలేకరి.

''ఓ... ఉంది!''

''ఏమిటది''

''జీవించగల పాత్ర'' చెప్పింది ఆ నటి.



చెప్తుంటే మనసున్న మనుషులంతా విలవిల్లాడారు... కొద్దిరోజుల కిందటే డిస్‌మిస్ అయిన ఆ ముగ్గురు మనలో ఒకరుగా సంవత్సరాల తరబడి, కలిసిమెలిసి వుండి... అమాంతంగా, అకారణంగా... అందర్నీ ఒదిలి వెళ్లిపోతుంటే... ఆప్తుల్ని దూరం చేసుకున్నంత బాధపడ్డారు. కాని సాటి ఉద్యోగులుగా ఏం చెయ్యలేకపోయారు. తాము అంతే గమక అది తేరుకోకముందే... ఇది... ఈ సంఘటన, ఇంకా ఘోరంగా వుంది. ఇవ్వాళ ఆవిడ... రేపు మరొకరు మరొకరు... ఇలా ఎందరు?

''ఊ... అందరూ సరిగ్గా విన్నారుగా. గుర్తుంచుకోండి. ఆఫీసన్నాక... ఆఫీసులానే వుండాలి. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే... ఇదే గతి. ఇక అందరూ ఇళ్లకి వెళ్లొచ్చు'' రాజఠీవి ఉట్టిపడుతున్న భావంతో టకటకా నడుచుకుంటూ కేబిన్‌లోకి వెళ్లిపోయింది.

''ఎం...త పొగరు?'' గొణుక్కున్నారందరూ...

''మరీ దారుణం మేడమ్! పాపం సాటి ఆడావిడే కదా!'' ఎలాగో అన్నాడు రాజేంద్ర.

''మీకు తెలియదుసార్. సెక్షనంతా మన చెప్పుచేతల్లో వుండాలి. కాస్త అలుసిస్తే వీళ్లు నెత్తెక్కుతారు. పెండింగ్ వర్క్ బోలెడుంది. జనరల్ లెడ్జర్... ఒక్కటి కూడా టేలీ లేవు. ఊరికే వేలకి వేలిచ్చి మేపడం''

''అ...లా...గా'' సాలోచనగా నెమ్మదిగా... అన్నాడు రాజేంద్ర... అక్కడికావిడేదో సిన్సియర్ వర్కరైనట్లు'' మనసులో అనుకున్నాడు. అర్హత లేనివాళ్లు అందలాలెక్కితే ఇలాగే వుంటుందేమో. పైవాళ్లకి... అయినవీ కానివీ చెప్పి... ముగ్గురు నలుగుర్ని తొలగించింది. వాళ్ల అసమర్థతని ఆసరాగా చేసుకుని, వాళ్ల నోట్లో మట్టి కొడితే... ఏం కలిసొస్తుంది? పదవిలో వున్నందుకు, పది మందితో మెప్పు పొందడం... అందరి మనసుల్లో అభిమానాన్ని చూరగొనడం... పదుగురికీ ఉపయోగకారిగా వుండడం జీవితంలో మిగుల్చుకోవలసినవి. కేవలం తన మాట నెగ్గలేదన్న నెపంతో సాటి ఆడదనైనా చూడకుండా ఎంత దారుణం?

ఆడైనా మగైనా... పదవిలో వున్నంత మాత్రాన మన చేతిలో పనేకదా అని... ఇలా దుర్వినియోగం చేసుకోవడం ఔన్నత్యం అవుతుందా? పదుగురికి ప్రయోజనకారిగా... పదిమందికి చేయూతనిచ్చి వున్నతుల్ని చేస్తే... అంతకంటే న్యాయం ఇంకెక్కడుంది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని... అందరితో అభినందనీయం... ముదావహం... కాదా?''